LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

జూన్ 2019

## ఇతరులకు సహాయానికి స్వసహాయం




మే 3వ తేదీన తూర్పు భారత రాష్ట్రమయిన ఒడిషా తీవ్ర తుఫాను 'ఫానీ' తాకిడికి అతలాకుతలం అయింది. భారత వాతావరణ విభాగం ముందుగానే జారీచేసిన హెచ్చరికలతో భుబనేశ్వర్ ప్రాంగణంలోని బృందం అన్ని ముందు జాగ్రత్త చర్యలూ తీసుకుంది.

కానీ చివరికి, గంటకు 115 మైళ్ళకన్నా వేగంగా వీస్తున్న గాలులతో తుఫాను ప్రాంగణాన్ని తాకడంతో, విధ్వంసం అనుకున్నదానికంటే ఎక్కువగా జరిగింది. భవనానికి లేదా వ్యక్తులకు పెద్ద నష్టం కలగకపోయినా, ప్రాంగణంలోని అందమైన తోట మరియు చెట్లు తీవ్ర ప్రభావానికి గురయ్యాయి. ఆ దృశ్యం అత్యంత బాధాకరం. జరిగిన నష్టానికి కుమిలిపోకుండా బృందంలో అందరూ కలిసి తమ శక్తిని సమీకరించి, రోగి సంరక్షణా సేవలను సత్వరంగా ప్రారంభించాలనే ఏకైక ధ్యేయంతో ప్రాంగణాన్ని పునరుద్ధరించడానికి పనిచేయడం మొదలుపెట్టారు.
పడిపోయిన చెట్లను తొలగించడంనుంచి అంతటా విస్తరించి ఉన్న చెత్తను తొలగించడంవరకూ అన్నీ వారే చేసారు. మరుసటిరోజుకు, అంటే మే 4వ తేదీకి అత్యవసర సేవలు ప్రారంభమయ్యాయి, చేర్చుకున్న రోగులందరికీ శస్త్రచికిత్సలు చేసారు. తమ స్థాయి లేదా వయస్సుతో నిమిత్తంలేకుండా, బృందం మొత్తం ఏకతాటిగా పనిచేసి నిజమైన ఎల్విపిఇఐ స్ఫూర్తిని ప్రదర్శించారు. 5వ రోజుకి అంతా సద్దుమణికి, ప్రాంగణం రోగులకొరకు తెరవబడింది. భుబనేశ్వర్ బృందానికి ఎల్విపిఇఐ అభివాదం చేస్తున్నది, ఫానీ తుఫాను తరువాత కేవలం 100 గంటలలో పునఃప్రారంభించినందుకు వారికి ప్రశంసిస్తున్నది.

## ఎల్విపిఇఐతో నా అసాధారణ ప్రయాణం



"నా దృష్టి క్రమంగా క్షీణించడం మొదలుపెట్టింది. విశాఖపట్టణంలోని ఎల్విపిఇఐ సందర్శించమని నాకు సలహా ఇచ్చారు. నాకు దేవుడితో సమానమైన డా భావిక్ పంచాల్ వలనే ఈరోజు నా చూపు మరియు ధైర్యం తిరిగి వచ్చాయి. నేను ఎన్నో ఆసుపత్రులకు వెళ్ళాను. కానీ నాణ్యమైన చికిత్స, రోగి సంరక్షణ మరియు పరిశుభ్రతలలో ఎల్విపిఇఐ అత్యుత్తమమైనదని తెలుసుకున్నాను. ఈ ప్రదేశాన్ని ఇంత అద్భుతంగా చేయడానికి శ్రమించిన ప్రతివారికీ నేను అభివాదం చేస్తున్నాను. అందరు రోగులకూ చికిత్సనందించే ఇది నిజంగా ఒక దేవాలయం."

శ్రీమతి అనయేదత్ కల్పన

మధుమేహ రోగి అయిన శ్రీమతి కల్పనకు విట్రియోస్ హెమరేజ్ (కంటిలో రక్తస్రావం) వచ్చింది. యాంటీ-విఈటిఎఫ్ ఇంజక్షన్లకు అదనంగా ఆమెకు విట్రియోరెటీనల్ శస్త్రచికిత్సకూడా జరిగింది. కేవలం చేతి కదలికలను చూడగలగడంనుంచి ఆమె దృష్టి తీక్షణత ప్రస్తుతం 20/20కు మెరుగుపడింది.

**మాకు మద్దతునివ్వండి**




మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.